నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
4 మార్చి
2024
పేజీలు 9
అమరావతి
గుంటూరు, కృష్ణా

# పట్టిష్టవంతమైన కార్యకర్తలున్న పార్టీ టీడీపీ

**● టీడీపీ నేత పెమ్మసాని వెల్లడి ● జయదేవ్ తర్వాత ఎవరూ రారనుకున్నారా! ● ప్రత్తిపాడు నియోజకవర్గం ఆత్మీయ సమావేశం పాల్గొన్న తిమ్మసాని**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'నా రైతన్న చెమట చుక్క నుంచి పుట్టిన.. చిమ్మ చీకట్లలో కూరుకుపోయిన ఈ గుడ్డి పాలనకు వెలుగునిచ్చే దీపపు ఒత్తి కావాలి. పత్తి పంట కోసం రైతు పడే కష్టం నుంచే పుట్టిందేమో, ఈ ఊరి పేరు పత్తిపాడు అని, జయదేవ్ వెళ్లిపోతే మరెవరూ రారనుకున్నారేమో! పెమ్మసాని రూపంలో మీకు సమాధానం ఇస్తా.' అంటూ టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రత్తిపాడులోని వివాహ కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం జరిగిన నియోజకవర్గ టిడిపి-జనసేన నాయకుల ఆత్మీయ పరిచయ కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం బూర్ల రామాంజనేయులు వంటి అడ్మినిస్ట్రేషన్, దళితుల కష్టాలు తెలిసిన నాయకుడు అభ్యర్థిగా రావడం ఆ నియోజకవర్గము చేసుకున్న అదృష్టమని అన్నారు. ఆయనకు ఎలాంటి సహాయ, సహకారాలు కావాల్సినా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ ఏ ముహూర్తాన టిడిపి ప్రారంభించారో గానీ, తమ పార్టీకి కమిటెడ్ గా పనిచేస్తున్నటువంటి కార్యకర్తలు మరే దేశంలో చూసినా కనపడరని కితాబిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో టిడిపి-జనసేన కార్యకర్తలను బెదిరించినా, వేధించినా ధైర్యంగా నిలబడ్డారే తప్ప వెనకడుగు వేయలేదని చెబుతూ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. 45 ఏళ్లుగా రోజుకు 18 గంటలు పనిచేసే చంద్రబాబు, ప్రజల సమస్యలు చూసి, వందల కోట్ల ఆదాయం వదిలి మరీ రోడ్లపైకి వచ్చిన పవన్ వంటి నాయకులు తనకు స్ఫూర్తి అని పెమ్మసాని చెప్పారు. రాబోయే 30 ఏళ్లు జిల్లాలోనే ఉంటూ, గుంటూరు పార్లమెంటు పరిధిని అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం రైతు సమస్యలపై స్పందిస్తూ, నేటి పరిస్థితుల్లో రైతుకు ఎక్కడ చూసినా అవాంతరాలు ఎదురవుతు న్నాయని, కల్తీ ఎరువులు, విత్తనాలు వంటి సమస్యలపై రైతులకు న్యాయం చేస్తానని పెమ్మసాని చెప్పారు. మిగతా 2లో

# సమష్టి కృషితోనే..

## పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

**2008 తర్వాత ఏపీలో ఒక్క పోలీయో కేసు కూడా లేదు**

**53.36లక్షల మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల పంపిణీ**

**రాష్ట్రవ్యాప్తంగా 37,465 పోలియో కేంద్రాల ద్వారా కార్యక్రమం**

**1693 మొబైల్ టీంలను కూడా ఏర్పాటు**

**67.73లక్షల డోసుల పంపిణీ**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని వెల్లడి**

**గుంటూరులో పల్స్ పోలియో చుక్కల్ని ప్రారంభించిన మంత్రి**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సమష్టి కృషి వల్లనే నేడు మన 2లో

5 సం. లోపు పిల్లలు ప్రతి ఒక్కరికీ

# పోలియో చుక్కలు

**3,4 తేదీలలో యింటింటికి పోలియో చుక్కల బృందం**

**ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు**

**జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు**



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 3, మేజర్ న్యూస్ :** పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్ళ వయస్సులోపు గల చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయాలన్న లక్షంత్ ఈనెల 4,5వ తేదీలలో ప్రతి యింటిని సందర్శించి ఏ కారణం చేతనైనా పోలియో చుక్కలు వేయించని చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యాంగా పెట్టుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక గవర్నర్ పేట లోని సివిఆర్ మున్సిపల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రం లో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీ రావు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ పోలియో మహమ్మారిని సమూలంగా రూపు మాపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 20 సంవత్సరాలు తీసుకున్న చర్యలు మంచి సత్ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రస్తుతం పోలియో కేసులు నమోదు కానప్పటికి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం కొనసాగించి పోలియో బారిన పడకుండా రక్షించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఐదు సంవత్సరాల వయస్సులోపు గల 2 లక్షల 48 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్షంగా నిర్ధారించడం జరిగిందన్నారు. 1,008 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నామన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 35 కేంద్రాల తో పాటు 71 మొబైల్ వాహనాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 4,244 మంది వ్యాక్సినేటర్స్‌ను నియమించడం జరిగిందన్నారు. 3,4 వతేదీలు సోమ మంగళ వారాలలో ప్రతి ఇంటిని పల్స్ పొలియో బృందం సందరిస్తుందన్నారు. ఏ కారణం చేతనైనా పోలియో చుక్కలు మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## 5 సం. లోపు పిల్లలు ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కలు



వేయించని పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో సుమారు 6 లక్షల 50 వేల గృహాలను పోలియో బృందాలు



సందర్శిస్తాయన్నారు. యిందుకు గ్రామీణ ప్రాంతంలో 1222 పట్టణ ప్రాంతంలో 794 బృందాలను ఏర్పాటు చేశామన్నారు.తద్వారా నూరు శాతం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి లక్ష్యాన్ని సాధించడానికి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లాజిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. అమృత, టిబి కంట్రోల్ అధికారిణి డా. ఉషారాణి, డిప్యూటి డియంహెచ్‌వో డా. ఇందుమతి సిఎంహెచ్ఓ డా.రత్నావళి డిపియంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టిష్టవంతమైన కార్యకర్తలున్న పార్టీ టీడీపీ



అలాగే నియోజకవర్గంలో ప్రధానమైన నాలుగు సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, గుంటూరు ఛానల్, యూజీడి, రోడ్లు తదితర సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం పరిచయ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించిన బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశ ప్రతిష్టను విదేశాల్లో చాటి చెప్పిన వ్యక్తి డాక్టర్ పెమ్మసాని అని ప్రశంసించారు. పెమ్మసాని అనే పేరు ఒక ప్రభంజనం అని, అలాంటి వ్యక్తి పార్లమెంటులో అడుగుపెడితే ప్రజానేతగా ఎదగడం ఖాయమని తెలిపారు. ఏ వ్యవస్థ అయితే ఆయన్ను వైద్యుడిగా నిలబెట్టిందో, ఆ వ్యవస్థకు సేవ చేయాలని ఆయన తన జన్మభూమికి తిరిగి వచ్చారన్నారు. కేవలం రెండు గంటలు సరాసరి కరెంటు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రైతులకు విద్యుత్ సరఫరా చేస్తానని బోగస్ హామీలు ఇస్తుందన్నారు. ఒకప్పుడు ఎన్టీఆర్ ఐదు సెంట్ల భూమిని, చంద్రబాబు రెండున్నర సెంట్ల భూమితో పాటు టిడ్కో ఇళ్లను అందిస్తే పేదలకు అందకుండా చేసిన ఈ జగన్ ఆ ఇళ్లను ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. కాగా ఈ కార్యక్రమంలో గుంటూరు నగర టిడిపి అధ్యక్షుడు దేగల ప్రభాకర్ రావు, టిడిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాసరావు, గుంటూరు ఈస్ట్ జనసేన ఇంచార్జ్ నేరెళ్ల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే పోలియో రహిత సమాజం నిర్మిద్దాం





(మొదటిపేజీ తరువాయి)

దేశంలో పోలియో రహిత సమాజాన్ని స్థాపించుకోగలిగామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. జాతీయ పోలియో నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఆదివారం దేశ్యాప్తంగా పల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రానికి సంబంధించి గుంటూరు శ్రీనివాసరావుపేటలోని యూపీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి విడదల రజిని ఆదివారం హాజరై అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ 15 ఏళ్ల చరిత్రలో మన రాష్ట్రంలో ఒక్క పల్స్ పోలియో కేసు కూడా నమోదుకాలేదని, ఇది మన రాష్ట్రం సాధించిన విజయం అని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్లనే ఈ ఘనతను సాధించగలిగామని చెప్పారు. 2008 తర్వాత ఒక్క పోలియో కేసు కూడా మన రాష్ట్రంలో నమోదు కాలేదని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 53.36 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 37,465 పోలియో కేంద్రాల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

**5, 6 తేదీల్లో కూడా..**

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఈనెల 4, 5, 6 తేదీల్లో కూడా నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ మూడు రోజులూ వైద్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి సర్వే చేస్తారని పేర్కొన్నారు. ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులు ఉంటే.. వారిని గుర్తించి పోలియో టీకాలు వేస్తారని వెల్లడించారు. ఇంటింటికీ వెళ్లి టీకాలు వేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 74,930 బృందాలను నియమించామని చెప్పారు. 1693 మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టులు, ముఖ్య కూడళ్లు, పర్యాటక ప్రాంతాల్లో పోలియో బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 67.76 లక్షల డోసుల టీకా అందుబాటులో ఉంచామన్నారు.

**పిల్లల ఆరోగ్యం ఎంతో ముఖ్యం**

రెండు చుక్కల మందు పిల్లల ఆరోగ్యానికి భద్రతను ఇస్తుందని, అయిదేళ్ల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరూ తప్పనిసరిగా వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని మంత్రి విడదల రజిని సూచించారు. ఒకప్పుడు పోలియో వస్తే జీవితాంతం నడవలేక బాధపడాల్సి వచ్చేదని, ప్రస్తుతం శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందని వివరించారు. తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా ఏటా పల్స్ పోలియో కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, కార్పొరేటర్ గేదెల నాగరంగమణి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 600 కుటుంబాలకు కుక్కర్లు పంపిణీ

### అట్టహాసంగా 54 ,55 డివిజన్ల కార్యాలయం ప్రారంభోత్సవం

### ముస్లిం ముద్దుబిడ్డ పోతిన మహేష్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గంలో 55వ డివిజన్ అధ్యక్షులు సోమీ. గోవింద్ 54 55 డివిజన్ కమిటీ, సమన్వ యకర్తలు సయ్యద్ ముబీనా, ఉప్పల అజయ్, బొంతు. గంగాధర్, నసీమా, సల్మా, ఆతుకూరి బాలు, పల్లంటి ఆది ఆధ్వర్యంలో పంజా సెంటర్ 54,55 డివిజన్‌ల



కార్యాలయ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్, నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం 600 మందికి మహిళలకు కుక్కర్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కమిటీ, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ సమన్వయ కమిటీ, నగర కమిటీ ,అమ్మవారి ధార్మిక సేవ మండలి, కృష్ణా పెన్నా రీజినల్ కోఆర్డినేటర్స్, అధికార ప్రతినిధి, లీగల్ సెల్, ఐటి ,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్, రీజినల్ పార్టీ కోఆర్డినేటర్స్, ప్రచార కమిటీ కోఆర్డినేటర్స్ ,పెద్దలు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

# పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మేజర్ న్యూస్ ఫిరంగిపురం :** ఫిరంగిపురం మండలం 113 తాళ్లూరు గ్రామంలో ఆదివారం స్థానిక ఆరోగ్య ఉప కేంద్రం లో ఏర్పాటు చేసిన పోలి యో కేంద్రంలో 0-5 వయసు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామం లోని 5 సంవత్సరాల చిన్నారులందరికి పోలియో చుక్కల వేశారు ఈ సందర్బంగా స్థానిక ఎ యన్ మ్ సరోజ మాట్లాడుతూ పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని 5 సంవత్సరాల చిన్నారులందరికి తల్లి తండ్రులు తప్పకుండ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు .అలాగే ఆదివారం ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోవడం మర్చిపోతే సోమవారం నాడు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కావున చిన్నారులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తల్లి తండ్రులు విధిగా తమ బిడ్డలకు పోలియో చుక్కలు



వేయించాలని తెలిపారు కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది సరోజ ఆశాలు,శిలార్బి హేమలత మాధవి అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ దాని మద్దతు పార్టీల ఓటమే ధ్యేయంగా పనిచేయాలి



**గన్నవరం, మార్చి 3, మేజర్ న్యూస్ :** బీజేపీ దాని మద్దతు పార్టీల ఓటమే ధ్యేయంగా పని చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం గన్నవరంలోని అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో రానున్న ఎన్నికల్లో గన్నవరం నుంచి సిపిఎం పోటీ చేయడానికి అవసరమైన ప్రణాళిక రూపొందించుకోడానికి నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. సిపిఎం నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎన్నికల హడావిడి మొదలైంద న్నారు. బీజేపీ మరోసారి 370 సీట్లతో అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. రూపాయి మార్కెట్ విలువ ఎందుకు పడిపోయిందో బీజేపీ నేతలు చెప్పాలన్నారు. 2014 సంవత్సరంలో డాలర్ విలువ 58 రూపాయలు ఉండగా... ఇప్పుడు 83 రూపాయల అయ్యిందన న్నారు. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలయిందన్నారు. దేశాన్ని అప్పుల్తో, ఆర్థికంగా కుంగదీసిన ఘనత మోదీకే దక్కిందన్నారు. గతంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.450 ఉన్నప్పుడు నృప్పుడు బీజేపీ నేతలు ఢిల్లీలో రోడ్డెక్కి పెద్ద ఆందోళన చేశారన్నారు. ఇప్పుడు గ్యాస్ సిలిండర్ ధర 1,150 రూపాయలై నప్పుడు ఎర్రజెండా పార్టీలు ధర్నాలు చేస్తే రూ.912 చేశారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల 120 నిత్యావసర వస్తువుల ధరలు పరోక్షంగా పెరిగాయని విమర్శించారు. 2014 సంవత్సరానికి ముందు బీజేపీ తాము అధికారంలోకి రాగానే రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఇంటికి రూ.15 లక్షలు అందిస్తామని ప్రకటించిందన్నారు. తీరా అధికారంలోకి రాగానే అవన్నీ మరిచిపోయిందని తెలిపారు. తాజాగా రాముని పేరు చెప్పి అయోధ్య నిర్మించామని రాజకీయం చేయడం సరికాదన్నారు. కమ్యూనిస్టులకు అన్ని మతాలు సమానమేనని అని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీకి వెళ్లి బీజేపీ భజన చేస్తుండగా, రాష్ట్ర ఆర్థిక మంత్రి ఢిల్లీలో అప్పుల భజన చేస్తుండటంపై వై వీ మండిపడ్డారు. మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికి బట్ట కట్ట లేదన్నారు. అందువల్ల బిజెపి, దానికి మద్దతు ఇచ్చే పార్టీలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే పార్టీలతో ముందుకు వెడుతున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో కలిసొచ్చే లౌకిక పార్టీలతో ఉమ్మడిగా పోటీ చేయడానికి సిపిఎం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో సిపిఎం పోటీ చేసే స్థానాల్లో గన్నవరం కూడా ఒకటి అన్నారు. ఈ నియోజకవర్గంలో పార్టీ ప్రజ పక్షాన అనేక ఏళ్లుగా పోరాటాలు చేసిందనీ ఇంకా చేస్తూనే ఉందని తెలిపారు. అంగన్వాడీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు పోరాటాలే దానికి నిదర్శనం అన్నారు. సేవా కార్యక్రమాల ముసుగులో ఓట్ల రాజకీయం చేస్తున్న పార్టీలకు తగిన గుణ పాఠం చెప్పాలన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఓట్లు వివరాల పరిశీలనలోకి పెడితే.. గన్నవరం మండలంలో 74,134, ఉంగుటూరు మండలంలో 44,085, బాపులపాడు మండలంలో 70,228, విజయవాడ రూరల్ మండలంలో 78,126కోట్లు ఉన్నాయని తెలిపారు. ఈ రోజు నుంచి 40 రోజులపాటు ఎన్నికలే లక్ష్యంగా పని చేయమన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్. రఘు, ఎం. హరిబాబు, టివి లక్ష్మణ స్వామి, లక్ష్మి, బేత శ్రీనివాసరావు, మల్లంపల్లి ఆంజనేయులు, అజ్మీర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



**గన్నవరం, మార్చి 3, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామ నివాసి ముక్కు సంతోష్(21), శనివారం రాత్రి 7.30 గంటల సమయంలో పెద్ద అవుటపల్లి నుంచి బిబి గూడెం వైపు ఏ పి 39 క్యూ ఎస్ 0472 బైక్ పై కొత్తగా నిర్మాణంలో ఉన్న బైపాస్ పై వెళుతున్న సమయంలో మర్లపాడు గ్రామ సమీపాన రోడ్డుపై ఉంచిన దిమ్మలను ఢీకొని తీవ్ర గాయాలు పాలవ్వగా, దగ్గరలోని డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం జాయిన్ చేయగా, చికిత్స పొందుతూ సుమారు రాత్రి రెండు గంటల సమయంలో తుది శ్వాస విడిచాడు. ఈ సంఘటనపై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 3, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 00 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.45 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను గ్రామ,వార్డు సచివాలయం, మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ ఢిల్లీ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## అవగాహనతోనే పోలియో మహమ్మారి దూరం



**గుడివాడ, మేజర్ న్యూస్:** అవగాహనతోనే పోలియో మహమ్మారిని దూరం చేసే అవకాశం ఉందని పిల్లల వైద్య నిపుణులు మాగంటి శ్రీనివాస్ సూచించారు. గుడివాడ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని రోటరీ క్లబ్ తరుపున, వైద్యాధికారి సుదర్శన్ తో కలిసి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో పోలియో మహమ్మారిని దాదాపు నిర్మూలించడం జరిగిందన్నారు. అవగాహనతో పోలియో నిర్మూలన సాధ్యమని 0 నుంచి 5ఏళ్ల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు చుక్కల మందు వేయించి పోలియో రాకుండా నిర్మూలించి, వైకల్యం లేని బాల్యాన్ని పిల్లలకు ఇవ్వాలన్నారు. పోలియో వైరస్ ని పూర్తిగా నిర్మూలించాలంటే నిర్ణీత తేదీల్లో ప్రతీ పిల్లవానికి చుక్కల మందు వేయించాలని వైద్యాధికారి సుదర్శన్ సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తంగిరాల సౌమ్యను గెలిపించండి



**చందర్లపాడు, మార్చి 3, మేజర్ న్యూస్:** మండలం లోని పొక్కునూరు గ్రామంలో పల్లె పధాన జనసేన కార్యక్రమంలో భాగంగా నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు. చాలా కాలంగా పొక్కునూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అనుకొని ఉన్న బావిని సందర్శించారు. పాఠశాలకు ఆనుకొని ఉన్న బావికి ఎటువంటి గ్రిల్ లాంటివి లేకుండా ఉండటం వల్ల పాఠశాలలోని పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు రమాదేవికి చెప్పి వాపోయారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ త్వరలో ఈ విషయాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి ఈ సమస్యకు పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని గ్రామస్థులకి మాట ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గం జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య కి ఓటు వేసి గెలిపించి నందిగామ లోని ప్రతి గ్రామం అభివృద్ధి కి మీ వంతు కృషి మీరు కూడా చెయ్యాలని వారికి తెలియచేశారు. అదే గ్రామానికి చెందిన ఒక మహిళ గతవారం టిడిపి కండువా కప్పుకున్నందుకు ఆమెపై అక్రమంగా మద్యం అమ్ముతోందని రాత్రి ఆ మహిళను పోలీస్ స్టేషన్ కి తీసుకుని వెళ్ళారని రమాదేవి ముందు కంటతడి పెట్టింది. ఆమెను రమాదేవి ఓదార్చి వచ్చేది టిడిపి జనసేన ప్రభుత్వం అని ఈ ప్రభుత్వం చేస్తున్న దాష్టికాలకు ముగింపు వచ్చే ఎన్నికల తరువాత జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్డెల్ల సుధాకర్, కుడుపుగంటి రామారావు, మండల ఉపాధ్యక్షుడు పురం శెట్టి నాగేంద్ర, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మణికంఠ, వెంకట నరసమ్మ, పవన్ ఆర్మీ టీం, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీని వీడి వైసీపీలోకి చేరికలు



**జగ్గయ్యపేట, మార్చి 3, మేజర్ న్యూస్:**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన తాళ్లూరి గోపి, గుంజ భార్గవ్, జాకీర్,ఇరుగు కిరణ్ కుమార్,బత్తుల భాను ప్రసాద్,పల్లపు గోపి,బత్తుల నాగరాజు,చాట్ల నంద కిషోర్,బత్తుల నరేంద్ర,శీలం అనిల్,గుంజ అనిల్, గుంజ సాయి బత్తుల ప్రసాద్ టిడిపిని వీడి వైఎస్ఆర్సిపి లోకి చేరారు. ఉదయభాను పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకై సచివాలయ వ్యవస్థ,అంబేద్కర్ ఆశయాల సాధనకై సామాజిక న్యాయం పాటిస్తూ బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేస్తున్న జగనన్న పాలనకు స్పందించి అనేకమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఉదయభాను అన్నారు.

# తారు రోడ్డుపై గుంతలను మట్టితో పుడుస్తారా?

### టీడీపీ బీసీ నేత వై నూకానమ్మ



**నందిగామ, మార్చి 3, మేజర్ న్యూస్:** తారు రోడ్ల పై గుంతలను ఎవరైన మట్టితో పూడుస్తారా టీడీపీ నేత, రాష్ట్ర అధికార ప్రతినిధి వై నూకానమ్మ ఆదివారం నందిగామ చందర్లపాడు రోడ్డును పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గుంతలు పుడ్చలేని వారికీ పాలించే అర్హతే లేదన్నారు.కనీస మౌలిక వసతులు కల్పించలేని ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలందరు కలిసి గద్దె దించాలని తెలుగుదేశం పార్టీ బీసీ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి యలగాల నుకానమ్మ యాదవ్ కొరారు. కరెంట్ ఉండదు, తాగునీరు ఉండదు, సాగునీరు ఉండదు, రోడ్ల మేద గుంతలు పూడ్చరు. మండల కేంద్రాలకు, నియోజకవర్గ కేంద్రాలకు ప్రజలు పనుల కోసం వెళ్లాలంటే రోడ్ల మేద గుంతలతో ఇబ్బందులు పడుచున్నారు.ప్రజా రవాణా వాహనాలు ప్రమాదాలకు గురి కావడం,వాహనాల లోని బాగాలు విరిగడం లేదా పాడయి పోవడం జరుగుచున్నది. దీని వలన ప్రజలు తీవ్ర ఆసౌకర్యానికి గురౌతున్నారు. దినంతటికి కారణం ఈ చేతకాని వైసీపీ ప్రభుత్వానిదే. భాద్యత మొత్తం కూడా లోకల్ ఎమ్మెల్యేది, ఎమ్మెల్సీ దే నాశికరమైన గ్రావెల్ గుంతల్లో పోసి బిల్లులు చేసుకోవడం, దబ్బులు దండుకోవడం తప్పా వీరు నందిగామ నియోజకవర్గానికి చేసింది ఏమి లేదు. వీరికి వీరి అధిష్టానానికి. ప్రజా సమస్యలు పట్టవు. ప్రజలపై ఇక్కడి పాలకులకు చిత్తశుద్ది లేదు. కాబట్టి ప్రజలందరూ తెలుసుకొని ఈ పాలకులకు తగిన బుద్ది చెప్పాలని అన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన నగర మేయర్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక 9వ డివిజన్, 45వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధి లోని 9వ డివిజన్‌లో సువర్ణ కల్యాణ మండపం ఎదురు సందులో 10 లక్షల రూపాయల తో సీసీ రోడ్, 45వ డివిజన్‌లో 23 లక్షల రూపాయలతో బస్టాండ్ సెంటర్ కి బెల్ కంపెనీ మధ్య గల రోడ్ ను సుమారు 33 లక్షల రూపాయల ముడా నిదులతో పలు సీ సీ రోడ్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా, సీనియర్ నాయకులు బురగడ్డ రమేష్ నాయుడు, మండల కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, 9వ డివిజన్ కార్పొరేటర్ రాసంశెట్టి వాణిశ్రీ, 45వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల వరలక్ష్మి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇంచార్జ్ లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు పల్స్ పోలియో వేసిన డిప్యూటీ మేయర్



### చిన్నారుల తల్లిదండ్రులతో మమేకం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నగరం లో మూడో వార్డ్ పోలియో కేంద్రంలో డిప్యూటీ మేయర్ శీలం భారతి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి విజయవంతం చేశారు. పలు పోలియో కేంద్రాలను డిప్యూటీ మేయర్ సందర్శించి పిల్లలకు పోలియో చుక్కల ప్రక్రియను గమనించారు. పోలియో చుక్కలు వేపించ డానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులు భారతి తో సంతోషంగా సంభాషించారు. ఇప్పటివరకు ఇంతగా డిప్యూటీ మేయర్లు ప్రజలతో మమేకమైన వారిలో మీరు మొదటి స్థానంలో ఉంటారని కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల వరకు పోలియో చుక్కలు వేయించడం లో బందరు లో ఉన్న తల్లిదండ్రులు ముందంజలో ఉన్నారని అన్నారు. పిల్లల కు బంగారు బాట వేయటం లో ప్రతి తల్లి పోలియో చుక్కలు వేయించడం తన కర్తవ్యం గా భావించడం చాలా సంతోషదాయకమని అన్నారు. వైద్యరంగంలో వైఎస్ఆర్సిపి జగనన్న ప్రభుత్వం అనేక సంస్కరణలు చేశారని అలానే మచిలీపట్నంలో పేర్ని నాని బందర్ ప్రజల మెరుగైన జీవితానికి పేద మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక స్తోమత లేని ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా మెడికల్ కాలేజీని తీసుకువచ్చారని ఆమె గుర్తు చేశారు.

## పోలియో నుంచి చిన్నారులను కాపాడుదాం



**కృత్తివెన్ను మార్చి 3, మేజర్ న్యూస్ :** పోలియో మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని జెడ్పిటిసి మైల రత్నకుమారి అన్నారు. ఆదివారం లక్ష్మీపురం ప్రాథమిక వైద్య కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని అంగన్వాడి, ఆశ, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో వాడవాడలా పోలియో చుక్కలు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. కొమ్మలపూడిలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, వైసిపి పార్టీ మండల కన్వీనర్ వైధాని వెంకటరాజు, సొసైటీ ప్రెసిడెంట్ కూనసాని లక్ష్మోజీ, ఆయా పంచాయతీల పరిధిలో సర్పంచులు, ఎంపీటీసీలు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శంఖారావంతో వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి



### మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మార్చి 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో ఆదివారం క్లస్టర్, యూనిట్ ఇంచార్జి, పోలింగ్ బూత్ కన్వీనర్లు టీడీపీ నేతలతో కలిసి శంఖారావం కార్యక్రమము తెలుగుదేశం జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ గ్రామ వార్డు కమిటీలు పటిష్టంగా ఉంటేనే వచ్చే ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కొనగలము అందరూ సంసిద్ధంగా ఉండాలి. శంఖారావం కింద ఇచ్చిన కిట్లలో ఉన్న క్యాలెండర్లను, సూపర్ సిక్స్ పథకాల వివరాలను ప్రతి డోర్ టు డోర్ తీసుకెళ్లాలి.స్థానిక నాయకత్వంతో కలిసి బూత్ కన్వీనర్ ఈ కార్యక్రమమును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో వస్తుంది.. దానిని కూడా ప్రజలలోకి బాగా విస్తృతంగా తీసుకోని వెళ్ళాలి.ఇప్పుడున్న పరిస్థితులలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఉమ్మడి కలయిక ఈ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో శ్రేయస్కరం అన్నారు.పెద్దాపురం గ్రామములో తీసివేసిన ఓట్లను న్యాయ స్థానం ద్వారా పోరాడి 42 ఓట్లను తిరిగి తీసుకొచ్చిన నిమ్మల రాజేంద్రను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమమంలో పార్లమెంట్ లో ప్రథమ స్థానంలో నిలిచాము.. ఆ కార్యక్రమమునకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు.. అలానే శంఖారావం కార్యక్రమాన్ని కూడా అంతే బాధ్యతగా అందరూ నిర్వహించాలని ఆశిస్తున్నాను.పని చేసిన ప్రతి కార్యకర్తకు, సీనియర్ నేతకు ఒక గుర్తింపు ఉంటుంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పార్టీ వారికి అండగా ఉంటుంది.శంఖారావం కార్యక్రమంలో ఫస్ట్ ఓటర్ స్లిప్ ను సౌమ్య అందుకున్నారు.అరాచక పాలన అంతమవడానికి తెలుగుదేశం జనసేన సంపూర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు 50 రోజుల కాలవ్యవధి మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు : చైర్మన్ కటకం



**పెడన, మేజర్ న్యూస్ :** భావితరాల భవిష్యత్తు చిన్నారులకు బంగారం గా ఉండాలంటే పోలియోని తరిమికొట్టాలంటే నిండు జీవితానికి రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలని పురపాలక సంఘ చైర్పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పట్టణ పరిధిలోని 23వ వార్డులో గల బ్రహ్మపురం హైస్కూల్‌లో పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము చంటి పిల్లల ఆరోగ్య విషయాలలో, భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు రాకుండా చంటి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు, ఆరోగ్య సిబ్బంది ద్వారా, అంగన్వాడి స్కూల్ సిబ్బందితో వేయటం జరుగుతుంది.కనుక పట్టణంలోని 5 సంవత్సరాలు లోపు చిన్నారులు అందరికీ పల్స్ పోలియో చుక్కలు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రతి ఒక్కరు కూడా పోలియో చుక్కలు మీ పిల్లలకు మీ సమీపంలో ఉన్న అంగన్వాడి స్కూల్ దగ్గర గాని, అర్బన్ హెల్త్ సెంటర్‌లో గాని పల్స్ పోలియో చుక్కలు వేయించవలసిందిగా,, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.,ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ పిచ్చిక నాగ సతీష్ బాబు 23వ వార్డు కౌన్సిలర్ ఉమ్మిటి తనుజ శ్రీను, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఉచిత ఇసుక ఇస్తాను



**నందిగామ, మార్చి 3, మేజర్ న్యూస్:** మీ ఇంటికి- మీ జైభీమ్ శ్రీనివాస్... ప్రచార కార్యక్రమంలో పలు గ్రామాలలో పర్యటిస్తూ టిఆర్ఎస్ మేనిఫెస్టోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పంచుతూ నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే అవసరమైన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇసుక అందేలా చర్యలు తీసుకుంటామని ప్రతి గడపకు వెళ్లి తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు రాజ్యాధికార సమితి అధ్యక్షుడు జై భీమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఇసుక ఉచితంగా అందజేస్తానని, దళారీ వ్యవస్థను రద్దుపరిస్తానని, వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తానని తెలిపారు.నియోజవర్గంలోని ప్రతి ఓటరు ఈ విషయాన్ని గుర్తించి, భవిష్యత్తులో తెలుగు రాజాధికార సమితి పార్టీ (టిఆర్ఎస్)కి మీ అమూల్యమైన ఓటు వేసి జై భీమ్ శ్రీనివాస్ అనే నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే, నందిగామ ప్రజలందరికీ ఉచితంగా ఇసుక అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. నందిగామ నియోజకవర్గం లో ఉన్న ఇసుకని వేరే ప్రాంతాలకు, వేరే రాష్ట్రాలకు తరలించకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఓట్లు వేసి మన ఇసుక మనమే కొనుక్కోవడం ఏంటని ఎద్దేవా చేశారు. ఈ దుస్థితిని మార్చవలసిన అవసర ఎంతైనా ఉందని అన్నారు.

# ఘనంగా ఏవీఆర్ పీయం గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో సైన్స్ ఫెయిర్





**నందిగామ, మార్చి 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని రవి ప్రకాష్ నగర్ లోని ఏ వి ఆర్ పి ఎం స్కూల్‌లో విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నేర్చుకున్న బోధన అంశాలను నిజ జీవితంలో ఉపయోగించే ప్రదర్శన మోడల్ ప్రాజెక్ట్స్ ని వారి యొక్క నైపుణ్యం తో తయారు చేసి అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు.విద్యార్థులందరూ చాలా ఆసక్తితో వారు చేసిన ప్రాజెక్ట్ మోడల్స్ ను, ప్రదర్శన సందర్శించుటకు విచ్చేసిన తల్లిదండ్రులకు స్కూల్ విద్యార్థులకు, ఆద్యంతం అనేక విషయాలను నేర్చుకునే విధముగా వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ సెంటర్ ఆఫ్ మీడియం రేంజ్ వెదర్ ఫర్కాస్టింగ్ ప్రతినిధి డాక్టర్ కొండపల్లి నిరంజన్ కుమార్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎం పద్మ విచ్చేసి విద్యార్థుల ప్రదర్శనను అభినందించారు. ప్రదర్శన సందర్శించిన పట్టణ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, విజ్ఞాన ప్రదర్శనను, నైపున్యతను ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఇంత మంచి అవకాశం కల్పించిన విద్యార్థులు సహకరించిన స్కూల్ ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో పాటశాల ప్రెసిడెంట్ వేమూరు సత్యనారాయణ మూర్తి, ప్రిన్సిపల్ ఏ దుర్గా భవాని, సెక్రెటరీ వివిఎల్ఎన్ పుర్నేష్, వైస్ ప్రిన్సిపల్ చల్ల గౌరీ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో మహమ్మారిని నిర్మూలిద్దాం

## జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



**గుంటూరు. జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జీవితాంతం జీవచ్ఛవంలా చేసే భయంకరమైన పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు 0–5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు అందించాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక ఆర్.అగ్రహారం లోని డా.వై.యస్.ఆర్.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పోలియో చుక్కలను వేసారు. అనంతరం మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భయంకరమైన పోలియో వ్యాధిని నిర్మూలించేందుకు దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది రెండు దఫాలుగా 0–5 వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ రోజు మొదటి విడత పోలియో చుక్కల కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి తల్లి తండ్రులు తమ పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు అందించి ఆరోగ్య సురక్షత కల్పించాలన్నారు. జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 2,12,027 మంది వున్నట్లు గుర్తించడం జరిగిందని, వారందరికి వంద శాతం పోలియో చుక్కలు వేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందుకు గాను 950 బూత్ లను, 92 మొబైల్ టీములను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు గాను 3,612 మంది వ్యాగ్జినేటర్లను వినియోగిస్తున్నారు. పోలియో చుక్కలు వేయడానికి 13,250 వైల్స్ ను సిద్ద పరచడం జరిగింది. పోలియో చుక్కలు వేసేందుకు 1,022 మంది పారామెడికల్ స్టాఫ్, 1,181 మంది ఆశా వర్కర్లు, 1,250 మంది అంగన్ వాడీ వర్కర్లు, 953 మంది నర్సింగ్ స్టూడెంట్ల సర్వీస్ ను వినియోగించుకోవడం జరుగుతున్నది. మార్చి 3 వ తేదిన పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి ఇంటింటికి వెళ్లి మరుసటి రెండు రోజుల పాటు పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది.

అలాగే మార్చి 6 వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి వెళ్ళి తప్పిపోయిన పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందించడం జరుగుతుందన్నారు. తల్లి తండ్రులు అజాగ్రత్త చూపకుండా 0–5 పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పని సరిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ నోడల్ ఆఫీసర్ జె.విజయలక్ష్మీ, డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కే.వి.సుబ్బరాజు, ఎన్ సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ డా.శ్రావణ బాబు, డిపిఎంఒ డా. రత్నమన్మోహన్, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ కె.రవీంద్రా రెడ్డి, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న హరికథాగానం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆలయప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ ఆధ్వర్యంలో నారాయణదాసు 159వ జయంతి 79వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జరిగిన హరికథాగానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. గత 8 రోజులుగా నిర్వహిస్తున్న యదార్ధ రామాయణం ముగింపు సందర్భంగా ప్రముఖ హరికథా భాగవతారిణి జయంతి సావిత్రి శ్రీరామపట్టాభిషేకం కథాగానాన్ని హరికథను గానం చేశారు. వయోలిన్‌పై చావలి శ్రీనివాస్, మృదంగంపై యం. నగధరరావు వాయిద్య సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, కమిటి సభ్యులు కర్రా సూర్యనారాయణదాసు, ఉపాధ్యాయుల రాజరాజేశ్వరి, కర్రా కామేశ్వరిదేవి, గంటా సావిత్రిదేవి లు జయంతి సావిత్రి భాగవతారిణి ని ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలి

### ఆసియా క్రీడల రజిత పతక విజేత జ్యోతి యర్రాజీ..

### ఎస్ఆర్ఎంలో ముగిసిన జాతీయ క్రీడా పోటీలు..

### క్రికెట్ పోటీలో ప్రథమ, కబడ్డీ పోటీలో ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్న ఎస్ఆర్ఎం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా తల్లిదండ్రులు,అధ్యాపకులు ప్రోత్సహించాలని 2022 ఆసియా క్రీడల రజిత పతక విజేత జ్యోతి యర్రాజీ కోరారు.ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఉద్గమ్–24 పేరిట ఫిబ్రవరి 28 నుండి ప్రారంభమైన జాతీయ స్థాయి క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి యర్రాజీ మాట్లాడుతూ విద్యార్థులను చిన్నప్పటి నుంచే చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తే వారికి మంచి భవిష్యత్ అందించినట్టవుతుందన్నారు.ప్రోత్సాహంతోనే జిల్లా నుండి రాష్ట్ర,దేశ, అంతర్జాతీయంగా ఎదుగుతారన్నారు. ప్రపంచంలో భారత దేశం క్రేడల్లో గర్వించదగ్గ స్థానం కోసం ప్రతి ఒక్క క్రీడాకారులు శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



విశేష ప్రతిభ కనబరిచిన ఎస్ఆర్ఎం....

మూడు రోజుల పాటు కోలాహలంగా జరిగిన జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విశేష ప్రతిభ కనబరిచింది. గుంటూరు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ జట్టుతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 6 ఓవర్లలోనే 65 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విజేతగా నిలిచింది. కబడ్డీ పోటీలో అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాలతో పోటీ పడిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడంతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించింది. క్రికెట్ పోటీల్లో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రథమ స్థానం,కబడ్డీ పోటీల్లో అమృతసాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ స్థానం,వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కళాశాల ప్రథమ, మోహన్ బాబు యూనివర్సిటీ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.ముగింపు కార్యక్రమంలో విజేతలకు జ్యోతి యర్రాజీ బహుమతులను అందజేశారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్,డైరెక్టర్ అనిల్ నిగమ్ లు ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి యర్రాజీని సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు సిద్ధార్థ త్రిపాఠీ, పంకజ్ బల్వ్ రియా,సుస్మితా సింగ్,స్పోర్ట్స్ మేనేజర్ శ్రీపతి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పొన్నూరు మేజర్ న్యూస్ :** పిబిఎన్ కళాశాల 1979 82 బీకాం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం స్థానిక దొప్పలపూడి రోడ్డులో తోటలో జరిగింది. చదువు పూర్తి చేసుకుని 42 సంవత్సరాల తర్వాత మొదటిసారి కలిసిన పూర్వ విద్యార్థులు ముందుగా పరిచయ కార్యక్రమం కు సమావేశాన్ని ప్రారంభించారు. చదువుకున్న సమయంలోనే తీపి గుర్తులకు నెమరు వేసుకుంటూ ఉద్వేగ భరితమైన ఆనందాన్ని చవి చూశారు. 42 ఏళ్లుగా ఎక్కడెక్కడో అత్యున్నతమైన స్థానాలను ఉద్యోగ వ్యాపారాలను అధిరోహించి తిరిగి ఈ విధంగా కలవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. వారి అనుభూతులను ఒకరికొకరు పంచుకోవడం జరిగింది. అందరూ పెద్దవాళ్ళు అయిపోయినప్పటికి పాత స్నేహితులను కలవడంతో చిన్నపిల్లల మాదిరిగా మారిపోయారు. అదేవిధంగా మరిన్ని సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా తమ స్నేహబంధాన్ని మరింత పటిష్టం చేసుకోవాలనినిర్ణయించుకున్నారు. కార్యచరణ కొరకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పిబిఎన్ కళాశాల 1979 82 బీకాం పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షునిగా ఎం గణపతి రావు, అధ్యక్షునిగా కొసనం రామ్మోహన్ రావు,ఉపాధ్యక్షుడిగా ఎండి అమీనుల్లా,కార్యదర్శిగా కే.కిషోర్,జాయింట్ సెక్రెటరీగా ఎం. బాపూజీ, కోశాధికారిగా వై.శివరామ కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్. తుకారం, నర్రా రమేష్, టి. పానకాలరావు, కే.మూర్తి,వై నందకిషోర్ లను ఎన్నుకోవడం జరిగింది.

## చేతగాని ముఖ్యమంత్రి గద్దె దిగిపో



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రాజధాని కట్టలేని చేతగాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తక్షణమే గద్దె దిగి పోవాలని అమరావతి రైతులు మహిళలు డిమాండ్ చేశారు ఆదివారం రాజధాని అమరావతిలోని నేలపాడు వెళ్లే మార్గంలో ముల్లకంపను తొలగిస్తూ అమరావతి రైతులు మహిళలు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు కాటా అప్పారావు మాట్లాడుతూ హైకోర్టు మాండమస్ తీర్పు ఇచ్చి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయిందని రెండు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని కోర్టు తీర్పును ధిక్కరిస్తూ అమరావతి రైతులను నానా హింసలకు గురి చేస్తుందని ఆరోపించారు అమరావతి లో ఒక్క ఇటుక కూడా పెట్టని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నాడని విమర్శించారు పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గద్దెదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు రాష్ట్రాన్ని ఏదో ఒకటి కాల్ చేసి అరాచక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా జేఏసీ నేతలు గోవిందమ్మ తదితర రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కంపచెట్లను తొలగించారు. అదేవిధంగా రైతుబిక్షా శిబిరాలలో హైకోర్టు తీర్పును ధిక్కరించినందుకు నల్ల బెలూన్లు కంచాలు మోగిస్తూ అమరావతి రైతులు మహిళలు నిరసనకు దిగారు.

## లాలుపురంలో ఘనంగా అన్నదానం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు మండలం లాలు పురం గ్రామం చెరువు కట్ట సమీపంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. లాలుపురం తో పాటుగా గుంటూరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు సుమారు 4 వేల మందికి పైగా హాజరయ్యారని కమిటీ సభ్యులు తెలిపారు.



## రాష్ట్రానికి ద్రోహం చేసే పార్టీలను ఓడించండి

**పెదనందిపాడు మేజర్ న్యూస్:** బి.జె.పి.దానికి మద్ధతు ఇస్తున్న పార్టీ లను రాబోయే ఎన్నికలలో ఓడించండి. ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీల అమలుకు నిధులు కేటాయించకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బి.జె.పి.ని, దానికి మద్ధతు నిస్తున్న టి.డి.పి., జనసేన, వై.ఎస్.ఆర్.సి.పి.లను రాబోయే ఎన్నికలలో ఓడించి వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు.ఆదివారం పెదనందిపాడు లోని తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో జరిగిన సి.పి.ఎం.మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సి.పి.ఎం.నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కేంద్రం లోని బి జె.పి.అధికారం లోని వచ్చాక నిత్యజీవితావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగిపోయాయని అన్నారు. మరో వైపు ప్రజలకు ఉపాధి లేక దుర్భర జీవితాలు గడుపుతున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉధ్యమించాలని పిలుపునిచ్చారు.కేంద్రం లో అధికారంలో ఉన్న బి.జె.పి.రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, లౌకిక స్ఫూర్తికి విరుద్ధంగా మత ఉన్మాదాన్ని రెచ్చ గొడుతుందని అన్నారు.ప్రైవేటీకరణ పేరుతో కీలక రంగ పరిశ్రమలను కారు చౌకగా కార్పొరేట్లకు తాకట్టు పెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బి.జె.పి. పై పోరాడ కుండా బి.జె.పి. విధానాలకు వంతపాడుతూ ప్రజలకు ద్రోహం చేస్తుందన్నారు.ప్రత్యేక హోదా, విభజన చట్టం లోని హామీల అమలుకు, రాజధానికి నిధులు కేటాయించని బి.జె.పి.పై రాష్ట్రం లోని అధికార ప్రతిపక్షాలు పోరాడాలని లేనిచో వచ్చే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల సంభవించిన తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో నాయకులు జంపని రామారావు, కొత్తా వెంకట శివరావు, కాపు వెంకట సుబ్బారావు, పఠాన్ సలీం, మర్రి లక్ష్మి, షేక్ షమ్మి, తదితరుల్య్ పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి



**మంగళగిరి,మేజర్ న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ రవికాంత్ అన్నారు.



మంగళగిరి–తాడేపల్లి నగర పరిధిలోని నవులూరు లో ఆదివారం సాయుధ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవికాంత్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు కవాతు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే నవులూరులో పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాల పహారా పెంచామని, ఇప్పటికే కాజా,కృష్ణాయపాలెం వద్ద ప్రత్యేక పోలీసు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా పోలీసులు,సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు తావులేకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని,అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి రూరల్ సీఐ వెంకట్రావు,ఎస్ఐ క్రాంతి కిరణ్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు 6వ సమావేశం



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రెండు రోజుల ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ యొక్క ఆరవ సమావేశం ఆదివారం విఐటి – ఏపి విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యింది. ఈ సమావేశం యొక్క ప్రధాన ఆలోచన 'విశ్వవిద్యాలయాల్లో వైబ్రెంట్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను పెంపొందించడం అని ఈ సమావేశానికి వేదిక అయిన మొట్టమొదటి ప్రైవేట్ విశ్వవిద్యాలయంగా విఐటి – ఏపి విశ్వవిద్యాలయం నిలిచింది.ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్, ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ యొక్క ఆరవ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన 51 మంది వైస్ ఛాన్సలర్లు, డైరెక్టర్లు హాజరయ్యని తెలిపారు. అదేవిధంగా ఉన్నత విద్య అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్ తన సహకారాన్ని అందిస్తుందని తెలియచేసారు. ఆంధ్ర ప్రదేశ్లో దాదాపు 87% విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లల్లో సుమారు 73,000 కోట్లను విద్య కోసం ఖర్చుచేసిందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము తన జిడిపిలో 4% విద్యకు కేటాయిందని తెలియచేసారు.ముఖ్య అతిధి ప్రొఫెసర్ టి.జి. సీతారాం (ఛైర్మన్, ఏఐసీటీఈ )మాట్లాడుతూ ఏఐసిటిఈ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు. వివిధ సంస్థలు కలిసి పని చేసినప్పుడే వివిధ విభాగాల్లో విజ్ఞానంలో పురోగతిని వేగవంతం అవుతుందని. విభిన్న దృక్కోణాలు, నైపుణ్యం సమగ్ర అభ్యాస అనుభవా లకు దోహదం చేసే విద్యారంగంలో ఈ సహకార విధానం చాలా కీలకమని తెలియచేసారు. అనం తరం విఐటి విశ్వవిద్యాలయ వ్యవస్థాపక చాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థల్లో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెరగాలని తెలియచేసారు. ఆరు దశాబ్దాల క్రితం ఏర్పాటైన రాధాకృష్ణ కమిటీ జిడిపిలో 6% విద్యకు కేటాయించాలని సూచించింది. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత కూడా మన ప్రస్తుత జిడిపిలో విద్యకు 3% కంటే తక్కువగా కేటాయింపులు ఉన్నాయి. జాతీయ విద్యా విధానం జిడిపి లో 6% విద్యకు కేటాయించాలని సిఫార్సు చేయడం ఆనందదాయకమని అన్నారు. డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి (వైస్ ఛాన్సలర్, విఐటి – ఏపి విశ్వవిద్యాలయం) మాట్లాడుతూ ఈ సమావేశానికి ఆతిథ్యం ఇవ్వటం విఐటి – ఏపి విశ్వవిద్యాలయనికి గర్వకారణమని అన్నారు, పరిశోధన రంగంలో విఐటి – ఏపి విశ్వవిద్యాలయం సాదిస్తున్న ప్రగతిని తెలియచేసారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ (చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్) మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ దేశాలకు విశ్వ గురువుగా ఎదుగుతుందని అన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలను సమన్వయ పరిచేలా ఏఐసిటిఈ తన సహకారాన్ని అందిస్తుందని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ పి. ఉమా మహేశ్వరి దేవి (వైస్ చైర్ పర్సన్, ) డాక్టర్ ఎస్. వి. కోటా రెడ్డి (వైస్ చాన్సలర్, విఐటి – ఏపి విశ్వవిద్యాలయం), డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ (చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ) ప్రొఫెసర్. హేమచంద్ర రెడ్డి (ఛైర్మన్, ఏపీ ఎస్ సి హెచ్ఈ) డాక్టర్ జి. విశ్వనాథన్ (వ్యవస్థాపక చాన్సలర్, విఐటి), ప్రొఫెసర్. రామ మోహన రావు (వైస్ ఛైర్మన్, ఏపీఎస్ సిహెచ్ఇ) ప్రొఫెసర్. వై. నజీర్ అహ్మద్ (సెక్రెటరీ – ఏపీఎస్ సిహెచ్ఈ, కన్వీనర్ – ఏపీ హెచ్ ఈ పి బి) హాజరయ్యారు. రాష్ట్రం లోని అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు చెందిన వైస్ ఛాన్సలర్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొల్పబడిన కేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. థీమ్‌పై చర్చ 5 సెషన్‌లలో చర్చ జరిగింది.

# ఆళ్ల, మోదుగుల, కిలారులను మర్యాదపూర్వకంగా కలిసిన పొన్నూరు





**గుంటూరు, మేజర్ న్యూస్ :** మరి కొద్ది రోజుల్లో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళి ఘన విజయం సాధించడం ఖాయ మని ఎ రాజ్య సభ సభ్యులు, గుంటూరు – పల్నాడు – బాపట్ల, కృష్ణా – ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి ఆదివారం స్పష్టం చేశారు.. గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, పెదకాకాని గ్రామంలోని కార్యాలయంలో ఎంపీ, రీజనల్ కో–ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ సమన్వయకర్త అంబటి మురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.. అనంతరం అంబటి మురళి ని ఆళ్ల అయోధ్య రామిరెడ్డి కూడా శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.. పొన్నూరు నియోజకవర్గం నుండి గొప్ప మెజారిటీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి కూడా అంబటి మురళి కలిశారు. వచ్చే ఎన్నికల్లో పొన్నూరు నియోజకవర్గం నుంచి అంబటి మురళి ఘన విజయం సాధిస్తారని మోదుగుల చెప్పారు. మురళి వెంట పలువురు వైకాపా నాయకులు ఉన్నారు. మురళి మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంటు సమన్వయకర్త కిలారు వెంకట రోశయ్య తో కలిసి పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండల కేంద్రాల్లో వైకాపా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# రెవిన్యూ కార్యాలయం ఎదుట పసుపు రైతులు రిలే నిరాహార దీక్షలు



**దుగ్గిరాల, మేజిక్ న్యూస్ :** దుగ్గిరాల రైలుపేటలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం జరిగి 43 రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట పసుపు రైతులు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు.తదుపరి తెనాలి విజయవాడ ప్రధాన రహదారి పై పాతలాకుల వద్దకు కాలినడకన చేరుకుని రాస్తారోకో నిర్వహించారు సుమారు అరగంటసేపు రాస్తారోకో జరుపగా ట్రాఫిక్ స్తంభించి ప్రయాణికులు పలుఇబ్బందులు ఎదుర్కొన్నారు. కోల్డ్ స్టోరేజీలో పసుపు పంట నిలువ చేసుకున్న రైతులకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేపల్లె మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య రాష్ట్ర పసుపు రైతు సంఘం కన్వీనర్ జొన్న శివశంకర్ జిల్లా రైతు సంఘం నాయకులు కళ్లెం రాజశేఖర్ రెడ్డి హాజరై రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధర వచ్చి అమ్ముకునే సమయంలో కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్ని ప్రమాదం వలన తీవ్రంగా నష్టపోయార న్నారు. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంతో సమావేశం అయినప్పటికీ ఎటువంటి స్పందన రాకపోవడంతో నిరాహార దీక్షలకు పూనుకోవడం జరిగిందన్నారు. రైతులు మాట్లాడుతూ. పసుపు ధరలు పెరుగుతాయని ఆశతో కోల్డ్ స్టోరేజ్లో నిల్వ చేసామని ప్రమాదం జరిగే 43 రోజులు పైబడినప్పటికీ అధికారులు. ఎవరు. పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఎట్టకేలకు పోలీసులు అధికారులతో మాట్లాడి ఇచ్చిన హామీతో. రాస్తారోకోను విరమించారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో వలన కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు అప్రమత్తమై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఉపాధ్యక్షులు మొలక శివ సామిరెడ్డి రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, కాజా వెంకటేశ్వరరావు,దొంతి రెడ్డి వెంకటరెడ్డి,జెట్టి బాలరాజు యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు, రమాదేవి, బసవయ్య,భాస్కర్ రెడ్డి, సురేంద్ర,రామారావు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే బలం..

## పెడన వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రాము



**కృత్తివెన్ను మార్చి 3 మేజర్ న్యూస్ :** పార్టీకి కార్యకర్తలే బలం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. ఆదివారం మునిపెడ, చెరుకుమిల్లి, ఎండపల్లి, తదితర గ్రామాలలో కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక తో కలిసి ప్రజా దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళుతూ ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. మీ కుటుంబంలో మేలు జరిగింది అనుకుంటేనే జగనన్నను ముఖ్యమంత్రిగా, ఉప్పాల రాము ని ఎమ్మెల్యే అభ్యర్థిగా అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందుతున్న వైసీపీ ప్రభుత్వానికి మరల పట్టం కట్టాలని విన్నవించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉప్పాల రాము దంపతులకు ప్రతి గ్రామంలో అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. అంతేకాకుండా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ లభిస్తుండడంతో ఉప్పాల వర్గం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ కూనసాని లక్ష్మీజీ, సర్పంచ్ చంటి, ప్రభూజి, పట్టపు శీను, ఎస్సీ సెల్ కన్వీనర్ పాలపర్తి జాన్ రత్నం, దేవస్థానం చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, ముంద్రు నవీన్, జెన్నావుల ఝాన్సీ, పట్టపు నాని, కూనసాని శ్రీనివాసరావు, ఈదా జాన్ కిషోర్, గిద్యోను, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జయహో బీసీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, మార్చి 3, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో రేపు రాష్ట్ర స్థాయిలో జరగనున్న జయహో బీసీ సభ కు గన్నవరం నియోజకవర్గం నుండి బీసీ సామాజిక వర్గాల ప్రజలు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని గన్నవరం నియోజకవర్గ టి.డి.పి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే బీసీల అభ్యున్నతి కోసం అమలు చేసే మేనిఫెస్టో అంశాలను బీసీ డిక్లరేషన్ ద్వారా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ఈ సభలో ప్రకటించనున్నారని యార్లగడ్డ తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బలహీన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అండగా నిలిచిందని, పార్టీకి వెన్ను దన్నుగా నిలిచే బీసీలను వెన్ను తట్టి ప్రోత్సాహించిందని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యం కల్పించి తోడుగా నడిచిందని అన్నారు. బీసీ జనగణన చేయాలని, చట్ట సభల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జనాభా ప్రాతిపదికగా బడ్జెట్ కేటాయించాలని కేంద్రానికి పంపిందని, అలాంటి పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టి.డి.పి చేసిన తీర్మానాన్ని తుంగలో తొక్కి మరోసారి తీర్మానం పేరుతో బీసీలను మోసం చేశారని విమర్శించారు. రాబోయే టి.డి.పి, జనసేన ప్రభుత్వంలో బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పురోగతి సాధించేలా తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రేపు రాష్ట్ర స్థాయిలో జరగనున్న జయహో బీసీ సభకు గన్నవరం నియోజకవర్గం నుండి బీసీ సామాజిక వర్గాల ప్రజలు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని సభను జయప్రదం చేయాలని యార్లగడ్డ వెంకట్రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



## దాతల సహాయం వృధా చెయ్యొద్దు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** దాతల సహకారం వృధాకానియొద్దని వైసీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషన్ సూచించారు. పట్టణంలోని జగన్నాధపురంలోని దేవదాయ శాఖ ఆధ్వర్యంలో కమ్మవారి సత్రంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు ఆదివారం పంపిణీ చేశారు. 16మంది విద్యార్థులకు తలో రూ. 10వేల చొప్పున రూ. 1.60లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా శశిభూషన్ మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు భవిష్యత్ తరాల మేలుకోరి ధార్మిక సంస్థలను ఏర్పాటు చేశారన్నారు. తరాలు మారినా నేటికీ ధార్మిక సంస్థల సేవలు కొనసాగుతున్నాయని, ధార్మిక సంస్థల సేవల్ని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు గంగు శిరీష, పర్వతనేని ఆనంద్, ఎంపీపీ గద్దే పుష్పరాణి, రమేష్, నరసింహారావు, శివరామకృష్ణ, రాంప్రసాద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటును ఆయుధంగా చేసుకుని కురుక్షేత్ర సంగ్రామం చేయాలి



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఓటును ఆయుధంగా చేసుకుని, కురుక్షేత్ర సంగ్రామం చేయాలని, ప్రజాగళం ద్వారా చంద్రబాబు, శంఖారావం ద్వారా లోకేష్ బాబు త్వరలో రాబోతున్నారని,టిడిపి విజయాన్ని ఏ శక్తి ఆపలేదని టీడీపీ నేత,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావుతెలిపారు. ఆదివారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి ఉమా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఏ శక్తి ఆపలేదని, మే తర్వాత టీడీపీ–జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కానుందని అన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల కోసం చంద్రబాబు ఆరు పథకాలను ప్రవేశ పెట్టారన్నారని, ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫ ల్యాలను వివరించడంతో పాటు, టీడీపీ–జనసేన సూపర్ సిక్స్ పథకా లపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. శంఖారావ కార్యక్రమం భాగంగా సోమవారం విజయ వాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో నిర్వహి స్తామని, గతంలో సర్పంచ్ గా బొమ్మసాని సుబ్బారావుతో కలిసి నిర్వహిం చిన్నట్లు పేర్కొన్నారు. రాజకీయాల కోసం, పదవుల కోసం పాకులాడే వ్యక్తి సుబ్బారావు కాదని,పదవి ఉన్నా, లేకపోయినా సర్పంచ్ గా పిలిపించుకోబడే వ్యక్తి సుబ్బారావుఅని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ– జనసేన కూటమికి మద్దతు తెలపాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు మాట్లాడుతూ మైలవరంలో కలిసి పనిచేస్తామని, నారా లోకేష్ పాల్గొనే శంఖారావం జయప్రదం చేస్తామని, ఉమ్మడి ప్రకటన చేశారు. రేపు బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ సభలో పాల్గొంటామని, త్వరలో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం ఖాయమని, సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నర్రా వాసు, రంగినేని నరేంద్రబాబు, గొరజాల సాంబశివ రావు (చిన్ని) తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామస్తుడికి ఆర్థిక సాయం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీం పట్నం మండల పరిధి లోని జూపూడి గ్రామా నికి చెందిన జంగా చెంచారావు గత కొం తకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నాడు. కుటుంబ పెద్ద అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ (రాజా) పార్టీ తరపున 10 వేలు ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అవిటి రాజేశ్వరరావు, జిల్లా రైతు కార్యదర్శి సైకం సాంబశివరావు, సీనియర్ నాయకులు కొల్లిమర్ల నరసింహస్వామి, జి పిచ్చేశ్వరరావు, దొప్పలపూడి రమేష్ బాబు, బలస ప్రభాకర్, కోట ఆదాం సుదర్శనం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 30వ వార్డులో బాబూ ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**గుడివాడ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 30వ వార్డు దనియాలపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం కింద టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పర్యటించారు. వెనిగండ్ల రాముతో పాటు మాజీ ఎమ్మెల్యే రావి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకుంటూ టీడీపీ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో ని సంక్షేమ పథకాలను తెలియజేసి వచ్చేఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, జనసేన నాయకులు మజ్జి శ్రీనివాస్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరవ తేదీ నుండి వెంకన్న స్వామి మాలాధారణ



**జగ్గయ్యపేట, మార్చి 3, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ స్వయంభు వాల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి మాల ధారణ కార్యక్రమం మార్చి ఆరవ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి రామకృష్ణమాచార్యులు తెలిపారు. ఈనెల ఆరవ తేదీ నుండి 13వ తేదీ వరకు దీక్ష మాలాధారణ శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకులు మాల ధారణ కార్యక్రమం నిర్వహిస్తారని అలాగే అర్ధమండల దీక్షలు మార్చి 22వ తేదీ నుండి ఏప్రిల్ రెండవ తేదీలోపు అర్ధ మండల మాల ధారణ కార్యక్రమం నిర్వహిస్తారని, ఈ అర్ధ మండల దీక్షలను స్త్రీలు కూడా స్వీకరించవచ్చునని తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీ దీక్షా స్వాములు ఇరుముడులతో శ్రీ స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఏప్రిల్ 23వ తేదీ ఉదయం శ్రీ స్వామివారికి ఇనుముడులు సమర్పిస్తారని, అదే రోజు రాత్రి 9 గంటలకు అత్యంత వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ ప్రసాద్ తెలిపారు.

## పోలియో రహిత సమాజం కోసం కృషి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆళ్ల రవి దేవరాజు ఆదివారం జరిగిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. గుంటూరు శివారు ఏటుకూరు గ్రామంలోని సచివాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ చిన్నారులకు చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా రవి దేవరాజు కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి





## వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

## ప్రజల వద్దకే ఆరోగ్య సేవలు

## కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా ప్రభుత్వాసుపత్రులు

**నందిగామ, మార్చి 3, మేజర్ న్యూస్:** మాగల్లు గ్రామంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేడీసీసీ బ్యాంక్ సొసైటీ ఆధ్వర్యంలో 104 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జనరంజక పాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని, గ్రామాలలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేశారని, పట్టణాలలో అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశారని, కార్పొరేట్ హాస్పిటల్స్ దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తయారు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని ఉదయభాను అన్నారు. మాగల్లు గ్రామ అభివృద్ధికి కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ చేస్తున్న కృషిని ఉదయభాను కొనియాడారు. ఈ ఐదేళ్లలో మాగల్లు గ్రామానికి సంక్షేమ పథకాల రూపంలో 20 కోట్ల రూపాయల నిధులు అందించామని సామినేని అన్నారు. రవిశంకర్ ఆధ్వర్యంలో మాగల్లు గ్రామానికి చెందిన 14 కుటుంబాల వారు టిడిపిని వీడి వైసిపి పార్టీలో చేరారు. ఉదయభాను ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి ఆశాజ్యోతి ఎంపీటీసీ శోభారాణి మండల కన్వీనర్ రేఖ శ్రీనివాసరావు ఏటిపట్టు గ్రామాల నాయకులు దేవినేని నాగేశ్వరరావు దేనినేని రామారావు కనగాల వెంకటేశ్వరరావు తోట నరేష్ చెరుకూరి రమేష్ నాదెళ్ల నాని భోశెట్టి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో కేంద్ర బలగాలు ఆదివారం గుంటూరు శివారు పెద్ద పలకలూరు మ, చిన్న పలకలూరు, దాసుపాలెం, తోకవారిపాలెం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. సుమారు వంద మంది ఐసిఎస్ఎఫ్ సిబ్బంది గ్రామాల్లోని ప్రధాన రహదారులపై కవాతు జరిపారు. సౌత్ డిఎస్పి మహబూబ్ బాషా, సీఐ రాంబాబు పాల్గొన్నారు. ఓటర్లు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు తగిన భద్రత కల్పిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పెదపరిమిలో సాయుధ బలాలతో పోలీస్ కవాతు

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతి పరిసర గ్రామాల్లో ఆదివారం సాయుధ బలాలతో పోలీసు కవాతు నిర్వహించారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అనంతవరం, నెక్కల్లు, వడ్డమాను, పెదపరిమి గ్రామాల్లో సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సి ఎ పి ఎఫ్), స్థానిక పోలీసులు కవాతు జరిపారు. ఎన్నికలు శాంతి యుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తుళ్లూరు సిఐ సుభాని సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలియో రహిత జిల్లా లక్ష్యంగా కృషి : డీఎంహెచ్వో





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పోలియో రహిత జిల్లా లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జి గీతాబాయి కోరారు. ఆదివారం ఉదయం ఆమె మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని భాస్కరపురం 12వ వార్డు సచివాలయంలో పల్స్ పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్ హెచ్ఓ మాట్లాడుతూ కార్యక్రమం తొలి రోజు ఆదివారం జిల్లాలో ఏర్పాటు చేసిన 1,453 బూత్ లలో పోలియో చుక్కల మందు అందిస్తున్నామన్నారు. సోమ, మంగళ వారాల్లో (4, 5 తేదీల్లో) ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటా సర్వే చేపట్టి పోలియో చుక్కలు వేసుకోని వారికి అందిస్తారన్నారు. జిల్లాలో ఉన్న 1.45 లక్షల చిన్నారులకు చుక్కల మందు వేసే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నేటి సాయంత్రానికి 98 శాతం పూర్తి చేసేవిధంగా కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో సైతం చుక్కల మందు వేసే విధంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 1998 తర్వాత నుంచి దేశంలో ఎక్కడా కూడా ఒక పోలియో కేసు కూడా నమోదు కాలేదని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశంతో పాటు జిల్లాను పోలియో రహిత జిల్లా లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. భావితరాలను అంగవైకల్యం నుండి విముక్తి కలిగించేందుకు తల్లిదండ్రులందరూ బాధ్యతగా వ్యవహరించి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, 12వ డివిజన్ ఇంచార్జి బందెల తామస్ నోబుల్, డాక్టర్ సుష్మ, డాక్టర్ కుమార్ స్వామి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 17వ డివిజన్‌లో పల్స్ పోలియో



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు స్థానిక 17వ డివిజన్ రాణిగారి తోటలోని శాంపిల్ బిల్డింగ్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు కార్పొరేటర్ రామిరెడ్డి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు చుక్కల మందు పిల్లల ఆరోగ్యానికి భద్రతను ఇస్తుందని, అయిదేళ్ల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరూ తప్పనిసరిగా వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఒకప్పుడు పోలియో వస్తే జీవితాంతం నడవలేక బాధపడాల్సి వచ్చేదని, ప్రస్తుతం శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందని వివరించారు. తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా ఏటా పల్స్ పోలియో కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేశారు.

## భగవద్గీత తరగతులు నిర్వహణ




**గవర్నర్ పేట, మేజర్ న్యూస్ :** ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో సరస్వతీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో సునీతచే భగవద్గీత తరగతులు నిర్వహించారు. భగవద్గీత లోని సాంఖ్య యోగము, కర్మ యోగము అధ్యాయంతో తరగతులు ప్రారంభం అయినవి. ఈ సందర్భంగా సునీత మధు సూదన్ మాట్లాడుతూ భగవద్గీత మానవాళికి శ్రీకృష్ణుడు ప్రసాదించిన గొప్ప మార్గదర్శకం అని పేర్కొన్నారు. భగవద్గీత అనేది మతం కాదని అది సర్వమానవ సమాజానికి మోక్ష పథం దిక్షుచి అని తెలిపారు. సాంఖ్య యోగం అధ్యాయంలో మానవ శరీర నిర్మాణం, జనన మరణ వివరాలు, మానవ దేహం గురించి సవివరణలు విజ్ఞాన పరంగా శ్రీకృష్ణ భగవాన్ మనకి వివరించారు అని తెలిపారు. కర్మ యోగం అధ్యాయంలో కర్మ ఎలా వస్తుంది, కర్మంటే ఏమిటి? కర్మ యొక్క విధానం, పని, కర్మలు రకాలు మొదలగునవి వివరించారు అని తెలిపారు. ఈ కర్మ అనేది సర్వ జీవరాశులకు వర్తిస్తుంది అని, కర్మ విధానం ప్రకారం సృష్టిలో ప్రతీ జీవి చరిస్తుంది అని తెలిపారు. అనంతరం ఆ అధ్యల్లలోని శ్లోకాలు పఠనం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత పలికించి శ్లోకాలు, సాధన చేయించారు తరగతిలో సాధన కాకుండా ఇంటి దగ్గర కూడా సాధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్దిని, విద్యార్థులు, గ్రంధాలయ అధికారిణి కె. రమాదేవి పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం విషయంలో..

# ముందు చూపు అవసరం



**పెదనందిపాడు మేజర్ న్యూస్ :** జబ్బు వచ్చాక చికిత్స పొందడం కన్నా జబ్బు రాకుండా చూసేలా ముందస్తుగా వ్యాక్సిన్లు ఇప్పించడం ఎంతో మేలు. మండలంలోని పాలపర్రు గ్రామ కార్యాలయం వద్ద పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఆదివారం గ్రామ ఉప సర్పంచ్ మద్దున సంజీవరావు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం విషయంలో ముందు చూపు అవసరమన్నారు. రెండే రెండు చుక్కలు వారిని పోలియో బారిన పడకుండా చేస్తాయని, వారిని నిండు నూరేళ్లూ ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతో తమ పిల్లలకు సకాలంలో వ్యాక్సిన్లు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బుల్లెమ్మ ఎం జ్యోతిరాణి అన్నల దాసు సత్య లీల అన్నవరపు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



# మైలవరంలో కేశినేని వ్యూహం

**మైలవరం వైసీపీలో కీలకంగా మారిన ఎంపి కేశినేని**

**నాని అడుగు జాడల్లో నడుస్తున్న నియోజకవర్గ వైసీపీ కేడర్**

**విజయవాడ పార్లమెంట్ పరిధిలో ప్రధానంగా మైలవరంపై ఫోకస్ చేసిన ఎంపి కేశినేని**

**మైలవరంలో క్షేత్ర స్థాయి లో పర్యటన చేస్తూ సోషల్ మీడియాను సమాయత్తం చేస్తూ అడుగులు**

**నా దగ్గరకు మీరు ఎందుకు రాలేదు.. అంటూ ఎంపీ కేశినేని నాని కీలక వాఖ్యలు**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపు లక్ష్యంగా నేతలు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు. మైలవరం లో మరో సారి వైసీపీ జెండా ఎగరేసి సంచలనాలు నమోదు చేయాలనే దృఢ సంకల్పంతో వైసీపీ కేడర్ పనిచేస్తుంది. అయితే పార్టీలోకి ఎంపి కేశినేని నాని ఎంట్రీ తో పార్టీ లో మరింత జోష్ కనిపిస్తుంది. బీసీ సమాజిక వర్గం నుండి సర్నాల తిరుపతి రావు అభ్యర్థిని ప్రకటించిన నేపద్యంలో ఆయన గెలుపు లక్ష్యంగా పని చేయాలని దిశ నిర్దేశం చేస్తున్నారు. ఎంపి వ్యూహాత్మక అడుగులుమైలవరం లో అభ్యర్ధిని ప్రకటించిన నాటి నుండి నేటి వరకు ఎంపి కేశినేని నాని మైలవరం నియోజకవర్గ రాజకీయం లో అత్యంత కీలకంగా మారారు. టిడిపి నుండి వచ్చినప్పటికీ ఆయన వెనుక నడిచే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వచ్చింది. సహజంగా ఇతర పార్టీల నుండి వచ్చిన వారు ఆ పార్టీ లో నిలదొక్కుకోవడానికి కానీ పార్టీ కార్యకర్తల్ని, నాయకులను తన వైపు తిప్పుకోవడానికి అధిక సమయం పడుతుంది. కానీ ఎంపి కేశినేని నాని కి మాత్రం ఆ పరిస్థితి లేదనే చెప్పాలి. మైలవరం నియోజకవర్గం లో ఏదైనా పార్టీ కార్యక్రమం జరిగినా, ప్రవేటు కార్యక్రమం జరిగినా ఎంపి కేశినేని వెంట వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. అంతేకాకుండా ఎంపి కేశినేని సైతం మైలవరం నియోజకవర్గం పై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తుంది. పార్లమెంట్ పరిధిలో ఉన్న నియోజకవర్గాలలో మైలవరం గెలుపు లక్ష్యంగా ఎంపి కేశినేని నాని వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తుంది.వసంత వ్యతిరేక వర్గం కూడా ఎంపి కి "జై"ఎమ్మెల్యే వసంత టిడిపి లోకి చేరడం తో వైసీపీ లోని ఒక వర్గం మంత్రి జోగి రమేష్ కాంపౌండ్ లోకి కాకుండా ఎంపి కేశినేని నాని కి జై కొట్టారు. అంతేకాకుండా స్థానిక మంత్రి జోగి రమేష్ ఫోటో లేకుండానే ఎంపి కేశినేని నాని ఫోటో తో ప్లెక్సీ రింగ్ సెంటర్ లో ఏర్పాటు చేయడం పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. దీని బట్టి వసంత వ్యతిరేక వర్గం ఎంపి కేశినేని నాని వెంట నడుస్తున్నట్లు స్పష్టం అవుతుంది.నా దగ్గరకు మీరు ఎందుకు రాలేదు కొండపల్లి ఐ డి ఏ పరిధిలో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఒక ప్రతిష్టాత్మక కార్యం చేపట్టింది.అయితే ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి కేశినేని నాని ఆసక్తికర వాఖ్యలు చేశారు. తాను పదేళ్లుగా ఎంపి గా ఉన్నానని మీరు, మీ అధికారులు ఇప్పటివరకు నన్ను ఎందుకు కలవలేదు అంటూ (ఐ ఓ సి) అధికారులను ప్రశ్నించారు. అంతేకాకుండా మరో ఐదేళ్లు తాను కూడా ఎంపి నీ అంటూ మాట్లాడటం కూడా చర్చకు దారితీసింది.

**మైలవరం పై ఎందుకు ఫోకస్**

నియోజకవర్గంలో ఎంపి కేశినేని నాని ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మైలవరం పై పట్టు సాధించే పనిలో ఉన్నారు. మైలవరం లో కీలకంగా పని చేస్తున్న నేతలను, వివిధ విభాగాల్లో పని చేస్తున్న నేతలను, కార్యకర్తల్ని విజయవాడ తన కార్యాలయంకు పిలిపించుకొని హిత బోధ చేయడం కూడా ఆసక్తికరంగా మారింది. అంతిమంగా ఎంపి కేశినేని నాని తన రాజకీయ అనుభవాన్ని మొత్తం రంగరించి మైలవరం నియోజకవర్గం పై ప్రయోగిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే జరుగుతున్న చర్చల నేపథ్యం లో ప్రస్తుతం వైసీపీ సమన్వయకర్త కర్తగా ఉన్న సర్నాల తిరుపతి రావు గెలుపు లక్ష్యంగా పని చేస్తూనే.. మైలవరంలో తన మార్క్ రాజకీయ వ్యూహాల తో రాజకీయం రసవత్తరంగా నడిపిస్తున్నారు.

## వైసీపీ నూతన కార్యాలయం, ఆత్మీయ సమ్మేళన స్థలం పరిశీలన



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ పనులను మైలవరం వైస్సార్సీపీ ఇంచార్జ్ సర్నాల తిరుపతిరావు, నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించి, తగు సూచనలు చేసిన విజయవాడ పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, ఎంపీ శ్రీ.కేశినేని శ్రీనివాస్ (నాని) గా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూమైలవరంలో 6వ తేదీ పార్టీ కార్యాలయం, ఆ రోజు జరగబోవు నియోజకవర్గ ఆత్మీయ సభ సమావేశ ప్రాంగణాన్ని పరిశీలించారు ఆరోజు సమావేశానికి 50,000 మంది వస్తున్నట్టుగా అంచనా వేస్తున్నారు.దానికి తగ్గట్లుగా ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులకు సలహాలు, సూచనలు అందించాను.మైలవరం లో అపర కుబేరుడికి, సామాన్య పేద కుటుంభం నుంచి వచ్చిన సర్నాల తిరుపతిరావు యాదవ్ కు మధ్య, పోటీలో నెగ్గేది సర్నాలతిరుపతిరావే అసెంబ్లీ ఎన్నికలు మొదలయిన దగ్గర నుండి నియోజకవర్గంలో ఇరుపార్టీల నుండి కమ్మవారే ప్రాతినిధ్యం వహించారు.పేదల పక్షపాతి సీఎం జగన్మోహన్ రెడ్డి అని, మైలవరం నియోజకవర్గం నుండి పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన సర్నాల తిరుపతిరావును నిలబెట్టటమే విజయం సాధించినట్లు అని ఎంపీ అన్నారు. మైలవరం లో తెలుగుదేశం పార్టీ వాళ్ళు వీరప్పన్ గా పిలవబడుతున్న వసంత కృష్ణప్రసాద్ కు ఆ పార్టీలోనే వ్యతిరేకత ఎదురవుతుంది. నియోజకవర్గం లో అడవులు బూడిద మట్టి ఇసుకను తన అనుచర గలంతో దోసుకున్న డబ్బుతో టిక్కెట్ కొనుక్కున్నట్టు టీడీపీ నాయకులు అనుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అప్పిడి సత్యనారాయణ రెడ్డి, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గరికపాటి శ్రీదేవి, జోగి రాము, దుర్గాప్రసాద్, వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ,మంజు భార్గవి, సీతారామిరెడ్డి,జొన్నలగడ్డ గంగాధర్ రావు,గుంజ. శ్రీనివాస్, గరికపాటి రాంబాబు, మందా జక్రధర రావు, రవీంద్ర రానా, కాజా బ్రహ్మయ్య,సుధాకర్ రెడ్డి, వెంకటరత్నం, వెలగలేరు నాగేంద్ర, శీలం నాగిరెడ్డి,ఈతకుల జగదీష్, వేములకొండ రాంబాబు,పిల్లి ప్రసాద్, పిల్లి రామారావు, లింగమనేని శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల మద్దత్తు వెలంపల్లికే వెలంపల్లి

**విజయవాడ మార్చి 3 మేజర్ న్యూస్ :** స్థానిక బృందావనంలో గల ఓ ఫాంక్షన్ హాల్‌లో విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్య సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళానికి మాజీ మంత్రి సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రతి ఒక్కరితో ఆప్యాంగా మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాసవి మాత బిడ్డలకు నా నమస్కారం అన్నారు. 2009 లో పశ్చిమలో పోటీ చేసినప్పుడు ఆర్యవైశ్య ల అందరు కృషి చేశారన్నారు. ఆర్యవైశ్యలను చంద్రబాబు ఎదగనివ్వడు దానికి నిదర్శనం వక్కలగడ్డ భాస్కర్ అని తెలిపారు.2014 ఓడిపోయిన నిరంతరం ప్రజల మధ్యలో ఉన్నాను అని తెలిపారు.కోగంటి సత్యం అరెస్ట్ విషయంలో వక్కలగడ్డ భాస్కర్ రావు నాయకత్వం వహించారన్నారు.మళ్ళీ నన్ను ఓడించడానికి వక్కలగడ్డ ప్రయత్నం చేశారన్నారు.టీడీపీ దేవాలయాలు కూల్చివేస్తే పోరాటం చేసింది నేనే అని తెలిపారు.వక్కలగడ్డ అనేక పనులు నన్ను అడిగితే నేను చేశా అని గుర్తు చేసారు.బోండా ఉమా దేనిలో గొప్పవాడో వక్కలగడ్డ భాస్కర్ రావు చెప్పాలన్నారు.నేను వాసవి మాత బిడ్డను నాకు మీరంతా తోడుగా ఉన్నారు నేను ఎవరికీ భయపడేది లేదన్నారు.బోండా ఉమా ఏమి చేస్తావో రా చూసుకుందాం అని సవాలు విసిరారు.ఆర్యవైశ్యలను బెదిరించి మీటింగ్ పెట్టిన వ్యక్తి బోండా ఉమా అని తెలిపారు.నేను ప్రమాగా మీతో ఉంటా వాగ్దానం చేసారు. ఎవరైనా ఆర్యవైశ్యుల జోలికి రావాలంటే ముందు నన్ను టచ్ చెయ్యాలన్నారు. అందరికి అండగా ఉంటాన్నారు.వచ్చే ఎన్నికలలో అందరు మంచి గా ఆశీర్వాదం అందించండన్నారు.వైస్యులకు అండగా ఉంది జగనన్న అని తెలిపారు. ఆర్యవైశ్యలకు పెద్ద పిటా వేసింది జగనన్న ప్రభ్యుత్వం అని అన్నారు.ఎన్నో నామినేటెడ్ పోస్టు ఇచ్చింది జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.ఎప్పుడు లేని విదంగా టీటీడీ లో ధర్మకర్తలుగా అవకాశం ఇచ్చింది జగనన్న అని గుర్తుచేశారు. చింతామణి నాటకం రద్దు చేసింది జగనన్న అని తెలిపారు. శ్రీశైలంలో 6 అర్యవైశ్యల సత్రాలకు 3 ఎకరాలు స్థలం ఇచ్చింది వైస్సార్సీపీ అని గుర్తు చేసారు.సత్రాలకు స్వయం ప్రతిపత్తి ఇచ్చింది జగనన్న అన్నారు.మీ



అందరు కలిసి నన్ను గెలిపించాలని కోరారు.అందరికి మంచి చేసే కులం ఆర్యవైశ్య కులం అన్నారు.ప్రతి ఒక్కరు అందరికి చెప్పి ఓట్లు వేయించాలన్నారు. 40 రోజులు నుండి బోండా ఉమాకి చమటలు పడుతున్నాయన్నారు. ఓటమి భయం పట్టింది బోండా ఉమా కి ఓటమి భయం పట్టుకుందన్నారు.నా దర్యం అంత ఆర్యవైశ్య ల బిడ్డలన్నారు.ఎన్నికల రోజు అందరు బయటకు వచ్చి ఫ్యాన్ గుర్తికి ఓటు వెయ్యాలన్నారు.మళ్ళీ జగనన్న ప్రభ్యుత్వం రావటం తథ్యం అన్నారు.మీకు ఎప్పుడు ఎక్కడ కష్టం వచ్చిన ఫోన్ చేస్తే మీ ముందు ఉంటా అని హామీ ఇచ్చారు.మీ సహాయ సహకారాలతో సెంట్రల్ గెలవబోతున్నా అని అన్నారు. ఇక్కడ కి వచ్చిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కారం చెపుతున్నా అని అన్నారు.రాజకీయాలలోకి వచ్చి ఆస్తులు అమ్ముకున్నా అని తెలిపారు.సంఘానికి ఉపయోగ పడకుండా చౌక బారు మాటలు పట్టించుకోవద్దు అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులూ ఆత్మీయ అతిథి తొండేపు హనుమంతరావు, వాసవి ఇంటర్నేషనల్ గవర్నర్ పాలకుర్తి గాయత్రి వేముల హజరత్తయ్య. గుప్తా,కొండపల్లి మురళి కృష్ణ,కొనకళ్ల విద్యాధర రావు,గుబ్బ చంద్ర శేఖర్,సత్యనారాయణ పురం వర్తక సంఘం నాయకులు రాము,కొల్లూరు రామకృష్ణ,పోకూరి రమేష్,నాదార్ శ్రీను,సింగినగర్ సంఘం నాయకులూ రామారావు,హనుమంతరావు,జవ్వాజి ప్రకాష్, సెంట్రల్‌లోని ఆర్యవైశ్య సోదరి సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనకు త్వరలోనే చరమగీతం

**మాజీ శాసన సభ్యురాలు సౌమ్య**



**కంచికచర్ల మార్చి 3 మేజర్ న్యూస్ :** మోసపూరితమాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి జగన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారని నందిగామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆరోపించారు. టిడిపి జనసేన ఆధ్వర్యంలో ఆదివారం కంచికచర్ల పట్టణ పరిధిలోని రైతు బజార్ రోడ్డు నుంచి హనుమాన్ పేటలోబాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మానికి హాజరైన తంగిరాల సౌమ్య రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం టిడిపి జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన 6 ప్యాక్ మేనిఫెస్టోను మాజీ ఎమ్మెల్యేస్థానిక ప్రజలకు వివరిస్తూ వాటి కరపత్రంలను



ప్రజల కు అంద చేశారు. ఈ సందర్భంగా సౌమ్యకు రైతు బజార్ ముస్లిం మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కంచికచర్ల మాజీ సర్పంచ్ దేవి రెడ్డి శివరాధ కుమారిని తన స్వగృహంలో సౌమ్య పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో దగా కోరుపరిపాలన కొనసాగిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేసారన్నారు. ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధికి జగన్ రెడ్డిపాటు పడాల్సింది పోయి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆమె దుయ్యబట్టారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నటువంటి నాయకులు చంద్రబాబు మీ భవిష్యత్తు మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆరు పథకాలను పెట్టారన్నారు. రేపు జరగబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని మీ ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు గుత్తా రత్నం గుర్రం రామకృష్ణ తాడపనేని లక్ష్మణరావు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్ గూడవల్లి గణేష్ విజయవాడ పార్లమెంటు ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ బాణావత్ సుధాకర్ షేక్ బాజీషేక్ ఇమాంబి మున్ని షేక్ మస్తాన్ పఠాన్ బాజీ ఖాన్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుబాణావత్ త్రివేణి సైదులు నంబూరు దుర్గారావు చిగురుపాటి వెంకటేశ్వరరావు వనపర్తి వెంకటేశ్వరరావు జనసేన నాయకురాలు కంభంపాటి రమాదేవి శేషం కనకరత్నం షేక్ బాజీ నాగవరపు స్వామి తదితర దేశం జనసేన కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.